

# తన దాకా వస్తే!

-గొల్లపూడి పద్మజారాణి

ఈ వేళ హెడ్ మిసెస్ కోమలా మేడమ్ రాలేదు కాబట్టి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న నాకు వర్క్ హెవీగా వుంది. అందులో ఈ రోజు రెండవ తేదీ. ప్రతి నెలా మొదటి వారం రోజులు ఫీజెస్ కలెక్షన్స్ హెవీగా వుంటాయి కాబట్టి బిజీగా వుంటుంది.

"ఎక్స్‌క్యూజ్‌మీ మేడమ్" అన్న స్వరం విని అక్కౌంట్ బుక్‌లో ఫీజెస్ వివరాలు ఎంటర్ చేస్తున్న నేను, తలెత్తి చూశాను.

ఎదురుగా నల్లగా, పొడుగ్గా, ధృడంగా వున్న ఓ వ్యక్తి నిలబడి వున్నాడు.

'ఎస్... వాడ్డూయూ వాంట్?' అడిగాను.

'హెడ్ మిసెస్ లేరా ?' అన్నాడు హిందీలో

'నో... షీ ఈజ్ ఆన్ లీవ్. నేను ఇన్‌చార్జిని'

"ఇదుగోమ్మా మా అబ్బాయి ఫీజ్. ఇంకా ఈ అకడమిక్ ఇయర్ ఫైవ్ మంత్స్ వుంది కదా! కాబట్టి ఫైవ్ మంత్స్ ఫీజ్ ఇచ్చేస్తున్నాను".

"ప్లీజ్... టేక్ యువర్ సీట్. మీ అబ్బాయిదే క్లాస్?" అడిగాను."ఫిఫ్త్ క్లాస్, పేరు జిలానీ" అన్నాడతను కూర్చుంటూ.

"ఓ టూ మంత్స్ బ్యాక్ ఢిల్లీ సెంట్రల్ స్కూల్ నుండి వచ్చి జాయిన్ అయిన అబ్బాయేనా? సో... యూ ఆర్ హిజ్ ఫాదర్... ఎ సోల్జర్..." అన్నాను కుతూహలంగా ముందుకు వంగి.

"ఎస్, మేడమ్, నేను ఆర్మీలో పని చేస్తున్నాను. ఏడాదికో, రెండేళ్లకో ఓ సారి వచ్చి పోతుంటాను. నా భార్యకు చదువు రాదు. పిల్లాడ్ని చదివిస్తుంది గానీ వాడి ప్రోగ్రెస్ గురించి ఆమెకు తెలీదు. నాకా పట్టించుకునే అవకాశం లేదు. ఎలా చదవుతున్నాడమ్మా? మీరా క్లాస్‌కి వెళ్తారా?" సంభాషణంతా హిందీలో సాగుతోంది.

"ఆ... క్వార్టర్లీ ఎగ్జామ్స్‌లో ఎయిత్ రాంక్ వచ్చింది. ఇంకా బాగా చదవాలి. మేథ్స్‌లో పూర్..."

'ట్యూషన్ పెట్టించామమ్మా! అయినా మార్కులు తక్కువ వస్తున్నాయా?"

"ట్యూషన్ అరేంజ్ చేసినంత మాత్రాన మార్కులెక్కువ వస్తాయా? కృషి వుండాలి గానీ... మీ అబ్బాయిని మా స్కూల్లో వేర్చే ముందు క్లాస్‌లో పిల్లలకి 'ఢిల్లీ సెంట్రల్ స్కూల్ నుండి ఒకబ్బాయి వస్తున్నాడు. మంచి స్టాండర్డ్ వుంటుంది. మీకు మంచి పోటీ!' అని నేను చెప్తేవాళ్లు -'అయితే మేం ఇంకా బాగా చదివి ఆ అబ్బాయి కన్నా ఎక్కువ మార్కులు

తెచ్చు కుంటాం' అన్నారు. కానీ జాయిన్ అయ్యాక చూస్తే స్టాండర్డ్ ఏమీ ఎక్కువగా లేదు. హీ ఈజ్ ఏన్ ఏవరేజ్ స్టూడెంట్'' అన్నాను.

"అక్కడున్నప్పుడు బాగానే చదివే వాడమ్మా! ఇక్కడికొచ్చాక ఆట లెక్కువైనాయి. చదువు మీద ధ్యాస తగ్గింది. నేనా ఈ పూట ఒక చోటుంటే... మరో పూట ఇంకో చోట! స్థిరం లేని జీవితమై పోయింది. ఇదిగో ఇప్పుడు చూడమ్మా! దాదర్ ఎక్స్‌ప్రెస్‌కి వెళ్ళాలి. అర్జంట్‌గా రమ్మని కెప్టెన్ టెలిగ్రాం ఇచ్చాడు''

"ఎక్కడ కెళ్లాలి?''

"మామూలుగా అయితే చెప్పకూడదు. సైనికులు సాధారణంగా తామెక్కడి కెళ్తున్నదీ - ఎక్కడుండబోతున్నదీ ఇతరులకి చెప్పకూడదు. ఒక్కోసారి భార్యక్కూడా చెప్పకూడదు. మీరు అడిగారు కాబట్టి చెప్తున్నాను. మీ నుండి నాకేం డేంజరుండదనే నమ్ముతున్నాను. కాశ్మీర్‌కి వంద మైళ్ళ దూరంలో వున్న కొండల మధ్య డ్యూటీ!''

'మీ డ్యూటీ గురించి ఇతరులకెందుకు చెప్ప కూడదు?''

"ఏముందమ్మా? ఎవరైనా విదేశీ గూఢచారికి మా డ్యూటీ గురించిన వివరాలు తెలిస్తే కష్టం కదా! అందుకే ట్రెయిన్‌లో కూడా మేము కొన్ని పరిస్థితుల్లో సైనికులమని చెప్పకోము. మిల్రటీ కంపార్ట్‌మెంట్ వేరేగా వుంటాయనుకోండి. ఎవరైనా 'ఏ వూరి వరకు?' అని అడిగితే ఆ రైలు ఏ ఊరి వరకూ వెళ్తుందో ఆ వూరికి అని చెప్తాము. అక్కడ ఏదో ప్రైవేట్ ఫర్మ్‌లో పని చేస్తున్నామనో లేదా ఎవరినైనా కలుసుకోవడానికి వెళ్తున్నామనో చెప్తాము.

ఒక్కోసారి మా పై ఆఫీసర్స్ మమ్మల్ని టెస్ట్ చెయ్యడానికి మఫ్టీలో మామూలు ప్రయాణీకుల్లాగా ప్రయాణం చేస్తుంటారు. మాటలు కలిపి వివరాలు లాగడానికి ప్రయత్నిస్తుంటారు. పొరపాట్న మా వివరాలు నోరు జారామంటే వెంటనే ఏక్షన్ తీసుకుంటారు.''

"వారు మిమ్మల్నెలా గుర్తిసారు''

"మా హెయిర్ స్టయిల్ కొంచెం డిఫరెంట్‌గా వుంటుంది కదా! అదీ గాకుండా మేము మా వివరాలు చెప్పనంత వరకు వారు మమ్మల్ని గుర్తించ లేరు. వివరాలు చెప్తే వాళ్లకు తెలిసి పోవడంలో ఆశ్చర్యమేముంది?''

"ఓహ్ అలాగా! ఇప్పుడు మీరు కాశ్మీర్ వెళ్ళి అక్కడ్నుంచి మీరు వెళ్లాల్సిన ఏరియాకు ఎలా వెళ్తారు?''

"ఇప్పుడు నేను దాదర్ ఎక్స్‌ప్రెస్‌కి బయలుదేరి గుంతకల్‌లో దిగుతాను. అక్కడ్నుంచీ వేరే ట్రెయిన్ పట్టుకుని ఢిల్లీ చేరాలి. అక్కడ్నుంచి ఎయిర్‌పోర్ట్‌కెళ్తే అక్కడ మా ఆర్మీ స్టాఫ్ కోసం సెపరేట్ ప్లేన్ లేదా హెలీ కాప్టర్ వుంటుంది. దాన్లో ఎక్కితే మేము వెళ్ళాల్సిన స్పాట్‌కి తీసుకెళ్తారు.''

"ఢిల్లీ నుంచి ఇంతదూరం కడప కొచ్చారేమిటి?''

"ఇక్కడ మా వైఫ్ రిలేటివ్స్ చాలా మంది వున్నారు. వారంతా ఎప్పట్నుంచో ఢిల్లీ నుంచి ఆంధ్రా కొచ్చి స్థిర పడి పోయారు. అక్కడ మా వైఫ్ ఒక్కత్తె పిల్లల్తో ఒంటరిగా వుండడానికి ఇష్టపడకపోతే ఫేమిలీ ఇక్కడకి షిఫ్ట్ చేశాను. కడపలో నా ముగ్గురు బావ మరుదులున్నారు. అసలు నేను వుద్యోగం మానుకుని వచ్చేద్దామను కుంటున్నానమ్మా! వాళ్ళు మా చేత ఇన్నేళ్లు పని చెయ్యాలని బాండ్ రాయించుకుంటారు కదా! దాని ప్రకారం నేనింకా మూడేళ్ళు చెయ్యాలి. వాలంటరీ రిటైర్‌మెంట్‌కి ట్రై చేస్తున్నాను. కారణాలు వివరిస్తూ అప్లికేషన్ పెట్టుకున్నాను.

ఎదుటి వాళ్ళేదో తమకంటే సుఖంగా బతికి పోతున్నారని బాధపడే వాళ్ళు, ఆ సుఖం తమదాకా వడిచొస్తే అంగీకరిస్తారా? అబ్బే...అప్పుడింకో ధోరణి. అంటే, వాళ్ళదంత సుఖ జీవనం కాదని తెలుసన్నమాట. అయినా, అలా బతుకుతున్నది మనం కాదుగా! అదీ సంగతి. తన వీపు కాకపోతే తాటిమట్టకు ఎదురు దేక మనడం, అదే తనదైతే తాటిమట్టకు ఎదురు దేకడం కాదు, ఆ ఊహనైనా భరించలేక పోవడం!

స్వార్థం రంగు బయట పడేది 'తన దాకా వస్తే'నే.

మొన్న మా పై ఆఫీసర్ పిలిచి -'ఒక వేళ వాలంటరీ రిటైర్‌మెంట్ ఇస్తే వేరే ఉద్యోగం వచ్చేదాక నువ్వెలా ఫేమిలీ మెయిన్‌టెన్ చేస్తావ్? మేమిచ్చే కొద్ది మొత్తం నీకు సరిపోతుందా' అని అడిగాడు.

'మా వైఫ్ తల్లిదండ్రులకు లక్షలాస్తి వుంది. పదెకరాల పొలం వుంది.

నా భార్య వాళ్లకి ఒక్కత్తే కూతురు కాబట్టి ఆస్తంతా ఆమెదే.

"అక్కడికెళ్ళాక అవన్నీ నేను చూసుకుంటాను'' అని చెప్పాను.

"అయితే వాళ్లొప్పుకున్నారా?'' ఆసక్తిగా అడిగాను నేను.

"లేదమ్మా! 'సర్లే చూద్దాంలే' అని చెప్పి నాకు తెలియకుండా చెకింగ్ స్క్వాడ్‌ని నా భార్య స్వగ్రామానికి పంపించారు. తీరా వెళ్తే ఏముంది? నా అత్తమామలకు నాభార్య ఏకైక పుత్రిక కాదనీ, ఆమెకు ముగ్గురన్నలూ, ఇద్దరక్కలూ వున్నారని తేలింది''

"ఏమిటీ? అయితే నిజంగా మీ వైఫ్ తల్లిదండ్రులు ఒక్కగానొకతె కాదా?'' ఆశ్చర్యంగా అడిగాను.

"కాదు. వాళ్లడిగినప్పుడు సరిగ్గా సరిపోయేదేదో చెప్పాలి కదా? అందుకని అలా చెప్పేశాను. చెప్పేక నేను మా అధికారులకు చెప్పిన అబద్ధాన్ని వివరిస్తూ నా బావ మరుదులకూ, వదిన గార్లకూ లెటర్స్ వ్రాసి రహస్యంగా పోస్ట్ వేయించాను''

"రహస్యంగానా?''

"ఆ నా ఫ్రెండ్ ద్వారా పోస్ట్ వేయించాను''

"ఎందుకలా?''

"మేము ఎవరికి రాసిన లెటర్స్ అయినా ఎంత పర్సనల్ అయినా మా ఆఫీసర్స్ వాటిని పరిశీలిస్తారు. సెన్సార్ చెయ్యాల్సినవేమైనా వుంటే సెన్సార్ వేసి, అప్పుడు ఆ లెటర్స్‌ని పోస్ట్ వేస్తారు. కాబట్టే అప్పుడప్పుడూ లెటర్స్‌ని దొంగతనంగా పోస్ట్ చెయ్యక తప్పదు. అందులో ఇలాంటి లెటర్స్'' అన్నాడతను నవ్వుతూ.

ఇంతలో ఇంకో అయిదుగురు ఫీజ్ కట్టడానికి రావడంతో మా సంభాషణకి తాత్కాలికంగా ఫుల్‌స్టాప్ పెట్టి వాళ్ల పని పూర్తి చేశాను. తరువాత అతన్ని

"మీ పేరు?'' అని అడిగాను.

"మస్తాన్''

రెసీట్ మీద ఫాదర్స్ నేమ్ అన్నచోట అతని పేరు వ్రాశాను. మిగతా వివరాలు పూర్తిచేసి రెసీట్ అతని కందించాను. రిలాక్స్‌డ్‌గా వెనక్కి

పటిష్టమైన కట్టడాలకు
చిరకాల మన్నికకు
భీమ సిమెంట్

వారి "మీరు చెప్పింది అబద్ధమని మీ ఆఫీసర్స్‌కి ఎలా తెలిసింది? మీ వాళ్లకే విషయం వివరిస్తూ లెటర్స్ వ్రాశారుగా! వాళ్లు చెప్పి వుండరు మరి..." అన్నాను.

"వాళ్లిలాంటివి ఎన్ని విన్నారో, చూశారో! అందుకే తెలివిగా గ్రామ ప్రజల ద్వారా విషయాలు రాబట్టారు. తరువాత ఈ వూరొచ్చి సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీస్‌లో పని చేస్తున్న నా బావమరిదిని కలుసుకున్నారు. తామెవరో అతనికి చెప్పకుండా ఏదో ఆఫీస్ విషయాలు మాట్లాడుతూ అతని వివరాలన్నీ లాగారు. అతను మామూలుగా అన్నీ చెప్పేశాడు. ఈ విధంగా వాళ్లు గ్రామంలో విన్న విషయాల్ని ఇతని ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. తరువాత వాళ్లు తమ ఐడెంటిటీని బయటపెడ్తే ఇతడు కంగారుపడి పోయాడుట.. ఇప్పుడు నేనెళ్లాక తప్పనిసరిగా ఆఫీసర్స్ నన్ను పిలుస్తారు. సంజాయిషీ అడుగుతారు. ఏదో ఒకటి చెప్పుకోవాలి"

"ఎందుకొచ్చిన తంటాలండీ ఇవన్నీ? మూడేళ్లూ కంటిన్యూ అయిపోవచ్చుగా!"

"మీకు తెలీదమ్మా! అందులోని బాధలూ... కష్టాలూ తెలిసీ తెలియని వయసులో 'ఆర్మీ... ఆర్మీ' అంటూ పరిగెడతాము. చేరాక తెలుస్తుంది. అక్కడా ఎన్ని మోసాలుంటాయో... ఎంతటి కష్టాలెదుర్కోవలసి వస్తుందో!"

"బావుంది... ప్రతీ సైనికుడూ మీలానే అనుకుంటే మన ఆర్మీలో ఒక్కడు మిగలడు. మన దేశం రక్షణకై నడుం కట్టిన మీరు ఎలాంటి కష్టాల్నయినా ఎదుర్కోవాలిగానీ, ఇలా వెన్నుచూపితే ఎలా?"

"వయసులో వున్నప్పుడు అనుభవం లేక, ఉడుకురక్తంతో అక్కడా ఇక్కడా విన్న వాటి ద్వారా ఏవేవో వూహించుకుని సైన్యంలోకి వెళ్తామమ్మా! కానీ ఏమిటి సామాన్య సైనికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు? దేశ రక్షణకై ప్రాణాలొడ్డి మేము పోరాడి, గెలుపు సాధిస్తే మెడల్స్, సత్కారాలూ కెప్టెన్స్‌కి! అవన్నీ ఎందుకు? దేశం కోసం ఏమీ ఆశించకుండానే పోరాడామని మనసుని

## సాహితీ లోకం

**సాహిత్య పరిశీలనలో వున్నది ఉన్నట్లు చెప్పడం అనేది సాహసమైనదే. అటువంటి సాహసానికి తెలుగులో ఒడిగట్టిన వారు మరీ తక్కువ. ఆ తక్కువ మందిలో కొడవటిగంటి కుటుంబ రావు గారొకరు. "చిన్న కథ-దాని శిల్పం" అనే వ్యాసంలో ఎంత నిక్కచ్చిగా తమ అభిప్రాయాలు చెప్పారో తెలుసు కోవాల్సిందే-**

**"జీవితం మంచి కథా వస్తువులు ఏరుకోవటంలో యువకులకుండే నేర్పు వృద్ధుల కుండదనిపిస్తుంది. చిన్నతనంలో విరివిగా కథలు రాసిన వాళ్ళు కూడా ఏళ్ళు పైన పడ్డాక విరమించుకుంటారు. అనేక దశాబ్దాలపాటు జగద్విఖ్యాతంగా కథలు రాసిన సోమర్సెట్ మామ్ వార్ధక్యంలో రాసిన కథలను పుస్తకంగా ప్రచురించినపుడు పత్రికలు "మామ్ ఈ కథలను రాయకుండా ప్రచురించకుండాను వుంటే బాగుండేది" అని వ్యాఖ్యానించాయి. వయసు ముదిరిన కొద్దీ ప్రపంచ జ్ఞానం పెరగవచ్చును గాని జీవితంలో రాజీపడే ధోరణి కూడా జాస్తి అవుతుంది. ఉదాసీన భావం ఏర్పడుతుంది. అలాంటి స్థితిలో కథా వస్తువులు దొరకవు."**

**ద్వా.నా. శాస్త్రి**

తృప్తిపరచుకున్నామాకు సైనిక శిబిరాల్లో కనీస అవసరాలు కరువయ్యాయి. మిలట్రీ క్యాంటీన్స్‌లో అన్నివస్తువులూ వితౌట్ టాక్సెస్ దొరుకుతాయి, నిజమే! కానీ అవి మాదాకా సక్రమంగా చేరాలి కదా! ఇలా చెప్పుకోవాలంటే చాలా వున్నాయి. ఇప్పుడవన్నీ ఎందుకులెండి! మేము యుద్ధం చేస్తూ ఛస్తే ఓ లక్ష రూపాయలు ఇంటి వాళ్లకు చేరతాయి. అంతే"

కొంచెం సేపు ఆగి అన్నాడు - "అయినా సైనికుడిగా చేరాక లాభ నష్టాలంటూ ఆలోచించకూడదమ్మా! సైనిక వృత్తే ఎంతో బాధ్యతాయుతమైనది. మన దేశమాత స్వేచ్ఛగా సుసంపన్నంగా వుండాలంటే మేమంతా ఎంతో అప్రమత్తంగా వుండాలి. అది ప్రతి ఒక్కరి కర్తవ్యం అలా మన దేశమాతని సురక్షితంగా వుండేలా చేసుకోవడం ముందు ఈ కష్టాలన్నీ ఏ పాటి? ఏదో ఒక్కోసారి మనసు బాగుండక అలా అనేస్తాం గానీ... మా డ్యూటీ ముందు మిగతావన్నీ ఎందుకు పనికొస్తాయి? ప్రస్తుతం నేను రిటైర్మెంట్‌కి అప్లయ్ చేస్తోంది కొన్ని పర్సనల్ ప్రాబ్లమ్స్ వల్ల..."

వనజ కాఫీలు తీసుకొచ్చింది. వాటితో పాటు నేను కాఫీ త్రాగను కాబట్టి ఓ గ్లాసు పాలు. నేను పాలందుకుని, మస్తాన్‌కి కాఫీ గ్లాస్ అందించి "అవ్వా! నువ్వొకటి తీసుకుని, మిగతావి టీచర్సందరికీ ఇచ్చెయ్" అన్నాను.

"థాంక్స్ మేడమ్" అన్నాడుకాఫీ అందుకుంటూ మస్తాన్.

"వెల్‌కమ్... మీరేదైనా ఆపరేషన్స్‌లోపని చేశారా? అంటే స్వర్ణ దేవాలయం గొడవల్లో గానీ లేదా శ్రీలంక సమస్యలోగానీ... ప్రస్తుతం జమ్ము-కాశ్మీర్ గొడవల్లో గానీ..."

"ఆ... ఇప్పుడు నేనెళ్లేది జమ్మూ సరిహద్దులకే. స్వర్ణ దేవాలయంలో ప్రవేశించడానికి వెళ్లిన బెటాలియన్ వేరమ్మా! మేం కాదు. మమ్మల్ని శ్రీలంక పంపించారు."

"శ్రీలంకలో మీ అనుభవాలేమిటి?"

"మేమంతా ఓ ప్లేన్‌లో, మా కెప్టెన్ ఒక్కడూ ఒక ప్లేన్‌లో శ్రీలంక వెళ్లాం. మా శిబిరం ఒక చోట వేసుకున్నాం. అక్కడ 'సుకన్య' అని ఒక పెద్ద స్టార్ హోటల్ ఒక టుందమ్మా! మేమంతా కలిసికట్టుగా వెళ్లేసరికి ఆ హోటల్ ఓనర్ పరారయ్యాడు. ఇప్పుడు అల్లర్లు సద్దుమణిగాయి గానీ... మేం వెళ్లినప్పుడు పరిస్థితి ఎంత వుద్రిక్తంగా వుండేదో! ఎవరైనా విద్రోహక చర్యలు చేస్తున్నారన్న అనుమానం వస్తే కాల్చి వేయమన్న ఆర్డర్స్ వున్నాయి. సరే, ఆ ఓనర్ పారిపోయాక మేం లోపలికెళ్లి చూస్తే వాళ్ల క్యాష్ కౌంటర్‌లో యాభైవేల దాకా రొక్కం వుందమ్మా!"

"మీరు తీసుకున్నారా?" నవ్వుతూ అడిగాను.

"ఎక్కడమ్మా? తీసుకుంటే ముందు మా కెప్టెన్ చంపుతాడు ఎలాగోలా కెప్టెన్ కన్ను గప్పినా మన కస్టమ్స్ వాళ్లొదలరు. ఆ డబ్బంతా అలాగే వదిలేశాం. పక్కనే ఒక పెద్ద ఫ్యాన్సీ షాప్ వుంటే అందులోకెళ్లాం. ఆ షాప్ వాడూ పారిపోయాడు. ఆ షాప్‌లో అన్నిరకాల ఫ్యాన్సీ గూడ్స్ వున్నాయి. మేం కొన్ని రకాల పౌడర్స్, సెంట్స్ తీసుకుని బయటపడ్డాం."

"అవి మాత్రం ఎలా తీసుకొచ్చారు ఇండియాకి?"

"ఇండియాకా? ఇంకా నయం. తీసుకున్న ఆ పౌడర్స్ సీల్ తీసి మా ఒంటినిండా, తీసుకెళ్లిన మా బట్టలనిండా, మేం వున్న శిబిరమంతా, మేం పడుకునే పరుపులూ, దుప్పట్లు మీదా చల్లేశాం. ఇంకా మిగిలి వుంటే ఏం చెయ్యాలో తోచక మేం నడిచే దారంతా చల్లేశాం మంచి స్మెల్ వస్తుందని.

ఇక సెంట్స్ మా బట్టలకే, అండర్‌వేర్స్‌కే స్ప్రే చేసుకున్నాం. మిగిలిన వాటిని మేం ఎక్కడ వచ్చిన ప్లేస్ అంతా రాసేశాం..."

"పాపం. ఎందుకలా? అవన్నీ షాప్‌లోనే వుంచెయ్యాల్సింది"

"మేం కాకపోతే... మరొకరైనా షాప్‌ని లూటీ చెయ్యాల్సిందే! ఆ మజా ఏదో మేమే అనుభవిద్దామని"

"బావుంది" నవ్వాను.

"ఒకసారేమైందంటే నమ్మా! మేము ప్రభాకరన్... తెలుసుగా ఎల్.టి.టి.ఇ. నాయకుడు. ఆయన శిబిరం తెలుసుకోవాలని ప్లాన్ వేసుకున్నాం. అందరం తలొక వాకీటాకీ తీసుకున్నాం. తలొక దోవకి విడిపోయాం. అన్ని ఇన్‌స్ట్రక్షన్స్ తీసుకున్నాక! ఎలా కనిపెట్టారో కనిపెట్టారు ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు. వాళ్లేం చేశారో తెలుసామ్మా! ఒక దోవలో వెళ్తున్న మా వాళ్ల వాకీటాకీలను ట్రాప్ చేసి 'మేం ప్రభాకరన్ స్థావరం కనిపెట్టాం. మన వాళ్లందరికీ మెసేజ్ పంపించాం. మీ గ్రూప్‌లో నుండి ఎవరైనా ఒక్కరు మాత్రం నేను ఇస్తున్న వివరాల ప్రకారం వచ్చెయ్యండి. అందరం ఈ స్థలంలో కలిస్తే ప్రమాదం అందుకని. మిగిలిన వాళ్లు వెనక్కి వెళ్లిపోండి' అని చెప్పారు. కోడ్‌వర్డ్‌తో సహా కరెక్ట్‌గా చెప్పడంతో వీళ్లు నమ్మేశారు. ఆ గ్రూప్ నుండి సుధాకర్ అని ఆంధ్రా అతనే... వాళ్లిచ్చిన గుర్తుల ప్రకారం వెళ్లాడు.

"మిగిలిన వాళ్లు వెనక్కొచ్చారు. మా శిబిరంలో ఎవరూ లేకపోవడంతో కంగారు పడ్డారు. మేమందరం వస్తామేమో అని కాస్సేపు ఎదురు చూశారు. రాకపోవడంతో వారికి అనుమానం కలిగింది. మేం మామూలుగా సాయంత్రం తిరిగొచ్చాం. జరిగింది తెలుసుకుని చాలా బాధపడ్డాం. అది ఎవరి కుట్రో అర్థమైంది. వాళ్ల స్థావరానికి ఒంటరిగా వెళ్లిన సుధాకర్‌ని ప్రాణాలతో వదలరని మాకు తెలుసు. కనీసం శవాన్నయినా చూడగలుగుతామో లేదో అనుకుని విచారించాము.

"తరువాత రోజు ఉదయాన్నే ప్రభాకరన్ గ్రూప్ దగ్గర్నుండి మాకు మెసేజ్ వచ్చింది. తమవైపు కన్నెత్తిచూస్తే సుధాకర్‌కి పట్టిన గతే పడుతుందనీ, అతని శవాన్నివాళ్లే పాతిపెట్టేశారనీ, అతని బట్టలు, వాచ్ వగైరాలు



అష్టావధానం చేయడానికొచ్చిన కవికి మరొక కవికి సంభాషణ జరుగుతుంది!

"మీ భుజం మీద ఉత్తరీయం వేసుకుని రాలేదేమిటండీ?"

"నిర్వాహకులు ఇస్తారుగదా..."

"ఓహో! పంచెలు కూడా ఇస్తారనుకొని రాలేదు..."

— దార్ల వెంకటేశ్వరరావు

కావాలంటే మా గుడారానికి నాలుగైదు ఫర్లాంగుల దూరంలో వున్న పెద్ద మర్రి చెట్టు క్రింద వున్నాయనే వాళ్ల వార్త పంపించారు. నేనే వెళ్ళి ఆ బట్టలు, అవీ తెచ్చాను. యూనో మేడమ్. సుధాకర్ నా కత్యంత ఆప్త మిత్రుడు. ఘోరంగా బలైపోయాడు" చెప్తున్న మస్తాన్ కళ్ళ చెమ్మగిల్లాయి.

"ఓహ్... అయామ్‌సారీ! మీ చరిత్ర నడుగుతూ, మీ పాత జ్ఞాపకాలను వెలికి తీసి బాధపెడుతున్నానేమో!"

"అదేం లేదమ్మా! ఏ విషయం గురించయినా తెలుసుకోవాలన్న ఉత్సాహం వుండడం మంచిదే! ఆ తరువాత జరిగిన మరో దురదృష్టకరమైన సంఘటన ఏమిటంటే... ఒక రోజు ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు మాపై ఎటాక్ చేశారు. మేము వాళ్లని ఎదుర్కొన్నాం. నాకు ప్రాణస్నేహితుడు జోగ్దార్ సింగ్... చాకచక్యంగా వారి తూటాలను తప్పించుకుంటూ ఎదురు కాల్పులు జరుపు తున్నాడు. చాలా మంచివాడు. పోరాటం భయంకరంగా సాగుతోంది. ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు మా సైనికుల్లో ఎవరైనా తమిళియన్స్ కనిపిస్తే — "ఒరేయ్... తంబిసిరా..." అంటూ గట్టిగా అరవడం మొదలు పెట్టేవారు.

ఇంక అతని జోలికి ఎవరూరారు. సిక్కులు కనిపిస్తే "ఒరేయ్ సింగాలురు..." అంటారు. అంతే! అతని ప్రాణాలు పోవాల్సిందే. అలాగే ఆంధ్రా వాళ్లయితే 'అన్న'... ఇలా కోడ్ వర్డ్స్ పెట్టుకున్నారు. ఒకసారి నేను, ప్రాణేందర్ సింగ్, రవీంద్ర అని పార్సీ అతనొకడు వాళ్ల స్థావరం కనుక్కోడానికి వెళ్తున్నాం. రవీంద్ర అవడానికి పార్సీ వాడయినా మద్రాసులో పుట్టి పెరగడం వలన తమిళియన్స్‌లా కట్టూ బొట్టూ వుండేవి. మాపై ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు దాడి చేశారు. కాల్పులు జరుపుతూ మా మీది కొచ్చారు.

రవీంద్రని చూసి "తంబి" అన్నాడొకడు పెద్దగా. అంతే వాళ్ల రవీంద్రని పట్టించు కోవడం మానేసి మా ఇద్దరిపై విరుచుకు పడ్డారు. నేను వాళ్లపై ఎదురు కాల్పులు జరుపుతూ పొదల మాటున నక్కి నన్ను నేను సేవ్ చేసుకోగలిగాను. పాపం ప్రాణేందర్ వాళ్లకు బలయిపోయాడు. నేను శిబిరానికొచ్చే సరికి మా కెప్టెన్ రవీంద్రని చెడామడా తిడుతున్నాడు. "నువ్వు తమిళియన్‌లా నటించి వుంటావు. లేకపోతే వాళ్లెందుకు నిన్ను వదిలేస్తారు?" అంటూ.

సరే... అసలు విషయానికొస్తే ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు కాల్చినప్పుడు జోగ్దార్ సింగ్ కాలి చీలమండలోంచి అయిదు తూటాలు దూసుకు పోవడంతో అతను గట్టిగా అరుస్తూ నేలమీద పడి దొర్లసాగాడు.

మేమందరం అతడి వైపు కెళ్లి అతడ్ని లేపి మా క్యాంప్‌కి తీసుకెళ్లి వైద్యం చేయించడానికి వీల్లేకుండా ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు చాలా మంది మాపై దాడి చేశారు. పోనీ జోగ్దార్‌నలా వదిలేస్తే వాళ్లతిన్ని బందీచేసి, అతని ద్వారా కుమ్మల్ని సాధిస్తారు. మా కెప్టెన్ వెంటనే నాకాదేశం పంపించాడు "షూట్ హిమ్" అన్న ఆర్డర్ అందుకున్న నా గుండె గుబిల్లు మంది.

నా చేతుల్తో నా ప్రాణ స్నేహితుడ్ని ఎలా కాల్చగలను? నా బాధను, సందిగ్ధతను గమనించి — నా తోటి సైనికుడు అతడ్ని కాల్చి చంపేశాడు. నిజంగా ఇట్‌వజ్ ఎ వెరీ వెరీ బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ మేడమ్" మస్తాన్ గొంతు పూడుకుపోతోంది.

ఇంకా వివరాలడిగి అతడ్ని బాధ పెట్టడం ఇష్టంలేక "థాంక్యూ వెరీ మచ్! చాలా వివరాలు చెప్పారు" అన్నాను.

"ఇట్స్ ఎ ప్లెజర్ ఫర్‌మీ మేడమ్" అన్నాడతను తనను తాను సంభాళించు కుంటూ మళ్లీ అతనే అన్నాడు.

"మా వాడ్ని బాగా కొట్టయినా సరే చదివించండమ్మా! అతడి ప్రోగ్రెస్ గురించి మా ఇంటికి మా ఆవిడకి అర్థమయ్యేలా పంపించండి శ్రమ అనుకోకండి"

"నో... నో! ఇట్స్ అవర్ డ్యూటీ... మీరేం వర్రీ అవ్వద్దు"

పటిష్టమైన కట్టడాలకు
చిరకాల మన్నికకు
భీమ సిమెంట్

“థ్యాంక్యూ మేడమ్ వెళ్లొస్తాను” అంటూ వెళ్లిపోయాడు. అతను చెప్పిన విషయాలే మదిలో మెదుల్తూండగా, అవే మననం చేస్కుంటూ కూర్చుండిపోయాను.

ఇంతలో లాంగ్ బెల్ కొట్టారు. పిల్లల సందడితో ఈ లోకంలోకి వచ్చి వివరాలు ఎంటర్ చెయ్యడంలో మునిగిపోయాను. మా స్కూల్ కరెస్పాండెంట్ మర్నాడు విజిట్ కొచ్చినప్పుడు మాటల మధ్యలో మస్తాన్ విషయం చెప్పాను. అంతా విని “ఆ అంతా కబుర్లు మేడం... వాళ్ల కున్నన్ని సౌకర్యాలు ఎవరికున్నాయి? యుద్ధం లేనప్పుడంతా ఊరికే కూర్చుని మేయడం... అన్నీ అతి తక్కువ ధరకి క్యాంటీన్ నుండి తెచ్చుకోవడం ఫ్రీగా ట్రెయిన్‌లో గానీ మరే ఇతర వాహనాల్లో గానీ ప్రయాణం చెయ్యడం... ఏ రిపబ్లిక్ డేకో, ఆగస్ట్ పదిహేనుకో, రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల వందనాలు స్వీకరించడం... ఇదీ వాళ్ల పని! ఇక యుద్ధ మప్పుడంటారా వాళ్లకోసం నిత్యావసర సరుకులన్నీ పంపిణీ చేసి మిగిలిన సరుకుల ధరలు విపరీతంగా పెంచేస్తే వాళ్లతో పాటు మనమూ తినడానికి తిండి గింజలు దొరకక చావాల్సిందే కదూ! ఇంక వాళ్ల గొప్పేం వుంది?” అన్నాడాయన.

ఆయన అభిప్రాయాలు దారుణంగా తోచాయి నాకు. సైలెంట్ అయిపోయాను. ఎదుటివారి మాటలు, ప్రవర్తన నాకు నచ్చనప్పుడు మౌనంగా వుండడం నాకలవాటు. ఎదుటివాళ్లు నా మౌనాన్ని ‘వాదించడం చేతకానితనం’ అన్న భావంతో అర్థం చేసుకున్నా సరే!

హాఫ్ ఇయర్లీ పరీక్షలయ్యాయి. కరెక్షన్స్ పూర్తి చేసి ప్రోగ్రెస్ రిపోర్ట్సులో ఎంటర్ చెయ్యడంలో టీచర్సందరూ మునిగిపోయి వున్నారు. ఇంతలో కరెస్పాండెంట్ వచ్చారు. వచ్చి సీరియస్‌గా కూర్చున్నారు. ఎప్పుడూ జోవియల్‌గా వుండే సార్ ఎందుకల్లా వున్నారో మా కెవ్వరికీ అర్థం కాలేదు.

సుజాత “వాట్ సర్? ఎనీ థింగ్ రాంగ్?” అని అడిగింది.

ఆయనే “శ్రీనివాస్ ఆర్మీలో చేరుతానంటున్నాడు” అన్నారు.

ఆ ఒక్క ముక్కతో నాకు అసలు విషయమంతా అర్థమై పోయింది– ఆయన చెప్పకుండానే. శ్రీనివాస్ ఆయన తమ్ముడు.

అయినా ఏమీ తెలీనట్టు “మంచిదేకదండీ వాళ్లకున్న సౌకర్యాలు ఎవరికున్నాయి?” అన్నాను ఆయన మాటలు ఆయనకే అప్పజెబుతూ—

ఆయనకి నా వ్యంగ్య బాణం కాస్త గట్టిగానే తగిలినట్లుంది, మొహం మాడిపోయింది.

“అంటే... అసలు...” ఆయనేదో చెప్పడానికి ప్రయత్నం చేయబోయాడు.

ఇంతలో బెల్ మ్రోగింది.

క్లాస్‌కళ్లే వంకతో నేను లేచి బయటి కొచ్చేశాను. ఎదుటివారి విషయంలో స్వర్గతుల్యంగా కనిపించేది, తన విషయానికొచ్చే సరికి నరకప్రాయంగా మారినట్టు మాట్లాడే వాళ్లంటే నాకయిష్టం మాత్రమే కాదు, అసహ్యం కూడా!

*

### బాంకు అకౌంటు


“బ్యాంకులో కొత్త ఎకౌంటు తెరవాలా? ఎందుకూ మనకి ఎకౌంటు వుందిగా” భార్య ప్రశ్న.

“దానిలో డబ్బు అయిపోయింది” భర్త సమాధానం.

– వి.వి. సీతారామదాసు, గుంటూరు.

## • చిక్కుముడి 12

— పాపినేని శివశంకర్



చిక్కుముడి-11 సమాధానాలు

### ఆధారాలు

అడ్డం:

1. ‘అంతా — యేనా?’ అంటాం పలకరింపుగా (3)
3. వేడుకోవడం (3)
5. భయమేస్తే గుండె—మంటుంది(3)
7. ‘మా కొద్దీ తెల్ల—’ అన్నాడు గరిమెళ్ల(5)
10. మన్మధుడు(3)
12. అందరూ—ఎక్కేవాళ్ళయితే మోసే వాళ్ళెవ్వరు? (3)
13. మన రోడ్లపై తప్పనిసరి (3)

నిలువు:

1. —సారెమీద పాత్రలు తయారౌతాయి (3)
2. పొడవు కావడం (2)
3. ‘పాలు’ను బియ్యంగా మార్చండి(2)
4. ‘—మీద బండి తేలిగ్గా పోతుంది (3)
6. అమాయకత్వము (5)
8. ‘పలక’ని తిరగేసి ఇల్లు కట్టుకోండి(3)
9. ‘రొయ్యకు లేవా బారెడు?’ ఏమవి?(3)
10. ‘—గోల’ (2)
11. తల కిందుల దుఃఖం(2)

